# నిరీక్షింపబడిన క్రీస్తు

**పాఠ్యోద్దేశం :** ప్రవచింపబడిన క్రీస్తును బయలుపరచుట మరియు రాజ్య కుటుంబము కొరకైన దేవుని సంకల్పమును ఆయన ఎట్లు ముందుకు కొనసాగింప సమర్థుడైయుండెనో చూపుట.

## ఉపోద్ఘాతము

రోమా సామ్రాజ్యకాలములో మనము జీవించుచుండి మెస్సీయ కొరకు కనిపెట్టు చుండిన వారమైనయెడల, గలిలయుడైన యేసే మెస్సీయ అని ఎట్లు తెలిసి కొని యుండెడివారము? "లేఖనములను పరిశోధించుడి ఏలయనగా, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవ" ని యేసు చెప్పినప్పుడే మనకు మన జవాబు లభించినది (యోహాను 5:39). ప్రజలేగాక ప్రవక్తలు కూడ పాతనిబంధన సందేశములతో పోరాడిరి (1 పేతురు 1:10,11). ఇవే లేఖనములను మనము చదివి రాబోవు వానికి సంబంధించి దేవునివివరణను (God's projection) గూర్చిన యొక దృక్పథమును (view) మనము ఈ పాఠములో వశపరచుకొన (capture) గోరెదము. తదుపరి పాఠములలో ఒకదాని యందు ఈ లేఖనములు నిజములాయెనని గమనించుదము (watch) మరియు క్రొత్త నిబంధన రచయితలు వాటిని సందర్భానుసారముగా ప్రయోగించుటయును చూచెదము.

క్రొత్త నిబంధన రచయితలు ప్రయోగించని లేఖనములను వేటిని ఈ పాఠములో మనము ఉపయోగించము. క్రీస్తును గూర్చి చెప్పు ఇతర లేకనములెన్నో ఉండవచ్చునని మన మెరుగుదుము. ఉదాహరణకు "... నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును" అని యోబు చెప్పెను (యోబు 19:25). మనలో చాలమంది ఈ లేఖనములో మెస్సీయను చూడగలము క్రొత్త నిబంధన రచయితలు దానిని వినియోగించుకొనిరి కాని, పరిశుద్ధాత్మచేత ప్రేరేపింప బడిన వీరెవరును కూడ యోబు చెప్పిన ఈ మాటను ఎత్తి వ్రాయ (quote) లేదు.

## పాఠము

రోమా సామ్రాజ్య కాలములో అనగా దానియేలు చెప్పిన నాల్గవ రాజ్యకాలములో మెస్సీయ కొరకై చాలమంది కనిపెట్టుచుండిరి. మెస్సీయ అను పదము హెబ్రీ భాష నుండి వచ్చినది. సెప్టాజింటు (గ్రీకు భాషలోనికి అనువదింపబడిన పాతనిబంధన)లో అది **క్రిస్టోస్** అను గ్రీకు పదము నుండి **క్రీస్తు** అను మన తెలుగు పదము వచ్చినది. యేసు అనునది ఆయన యొక్క నామధేయము, **రక్షకుడు** అని దాని భావము. యేసు అను ఈ మాట **యెహోషువ** అను హెబ్రీపదము యొక్క రూపాంతరము (transliteration). క్రీస్తు అనునది ఆయన బిరుదు. ఈ రెండు పదములను కలుపగా **అభిషిక్తుడైన రక్షకుడు** అగును.

నేటి వలెనే ఆనాడు కూడా "రాబోవు వానిని గూర్చి వివిధ అభిప్రాయము లుండెనని మనము నిశ్చయముగా ఎరుగుదుము". రాబోవువాడవు నీవేనా? మేము మరియొకని కొరకు కనిపెట్టవలెనా? అని అడుగుటకు బాప్తిస్మమిచ్చు యోహాను తన శిష్యులను యేసు నొద్దకు పంపెను (మత్తయి 11:2). ఒక సందర్భములో సుమె యోను అను పెద్దమనిషి, **ప్రభువు యొక్క అభిషిక్తుడు** వచ్చు సమయమును గూర్చిఅతి వివరమైన సమాచారమును పొందియుండెను. **ప్రభువు యొక్క క్రీస్తును** చూచువరకు అతడు మరణము పొందడని పరిశుద్ధాత్మ అతనికి బయలు పరచెను (లూకా 2:26).

"**క్రీసునబడిన మెస్సీయ** వచ్చునని నేనెరుగుదును ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయున"ని సమరయ స్త్రీ చెప్పెను (యోహాను 4:25). క్రీస్తు **బోధించువాడుగాను నడిపించువాడుగాను** (teacher - leader) ఉండునని ఆమె యెదురు చూచుచున్నట్లు అగుపించు చున్నది. క్రీస్తు **దావీదు కుమారుడుగా** జన్మించునని యితరులు కనిపెట్టుచుండిరి. మరియు యేసు అద్భుతములను చేసినప్పుడు ఆయన మెస్సీయయై యుండవచ్చునని భావించిరి (మత్తయి 12:23). ఉదాహరణకు ఆయన జనసమూహములకు ఆహారము పెట్టగా ఆయనను **ప్రవక్తగా** అంగీకరించుటకు ఇష్టపడి ఆయనను **రాజుగా** చేయుటకు ప్రయత్నించిరి (యోహాను 6:14, 15). ప్రవక్త మరియు ఏలీయా ఇద్దరును ప్రత్యక్షమగుదురని కొందరు కనిపెట్టుచుండిరి. ఈ ఇద్దరిలో ఎవరినీ కానని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పెను అయినను బాప్తిస్మమిచ్చు యోహాను ఏలీయా అని యేసు చెప్పెను (యోహాను 1:20,21; మత్తయి 11:14; మలాకీ 4:5). తనవంటి వాడగు యొక ప్రవక్తను గూర్చి మోషే మాట్లాడియుండెను (ద్వితీ. 18:15,18) అధిపతియగు మెస్సీయను గూర్చి దానియేలు మాట్లాడియుండెను (దానియేలు 9:25, 26). ఈ క్రింది లేఖనములో మనము చూడగలుగునట్లు ఇద్దరు విభిన్న వ్యక్తుల కొరకై కొందరు యూదులు ఎదురుచూచుచుండిరి.

> *జనసమూహములో కొందరు ఈ మాటలు విని-నిజముగా ఈయన ఆ ప్రవక్తయే అనిరి మరి కొందరు ఈయన క్రీస్తే అనిరి మరి కొందరు-ఏమి? క్రీస్తు గలిలయలోనుండి వచ్చునా? క్రీస్తు దావీదు సంతానములో పుట్టి దావీదు ఉండిన "బెత్లెహేమను గ్రామ ములో నుండి వచ్చునని లేఖనము చెప్పుట లేదా అనిరి".*
>
> *యోహాను 7:40-42*

రాబోవువాడైన ఈయనే దేవుని కుమారుడని యితరులు అర్థము చేసికొనిరి. "అవును ప్రభువా నీవు లోకమునకు రావలసిన దేవుని కుమారుడవైన క్రీస్తువని నమ్ము చున్నాన"ని మార్త చెప్పెను (యోహాను 11:27). అవును **ప్రభువు** యొక్క క్రీస్తు కొరకు ప్రజలు ఎదురు చూచుచుండిరి. ప్రజలు అట్లు ఎదురు చూచుటకు మంచి కారణమున్నది. ఏలయనగా, చరిత్ర అంతటియందు

దేవుడు ఆయనను గూర్చి తన ప్రవక్తల ద్వారాను, విశ్వాసులైన తన కుమారుల ద్వారాను మాట్లాడి యుండెను."మీ తండ్రియైన అబ్రాహాము నా దినము చూతునని మిగుల ఆనందించెను. అది చూచి సంతోషించెను" అని యేసు పరిసయ్యులతో చెప్పినప్పుడు ఆయన వారిని నిశ్చేష్టులుగా (aghast) చేసెను (యోహాను 8:56).

క్రీస్తును గూర్చిన ప్రవచనములను మనమాలోచింప నారంభించుటకు ముందు దేవుని రాజ్యము నుండి క్రీస్తును వేరు చేయ జాలమని మనమెరుగవలసియున్నది. కావున యేసుక్రీస్తు రాజుగా గల దేవుని రాజ్యమును గూర్చిన దేవుని పథకములు, ఉద్దేశ్యములు, అప్పటివరకును ఎట్లు కొనసాగెనో జ్ఞాపకము చేసికొనగోరెదము. అలాగే, అప్పటివరకును సంభవించియుండిన దానితో క్రీస్తును గూర్చిన ప్రవచనములు ఎట్లు పరస్పర సంబంధమును కలిగియున్నవో చూపి, ఇది ఎట్లు దేవుని సంకల్పమును కొనసాగింప జేసెనో ఆలోచింపగోరెదము.

దేవుని రాజ్యము అత్యంత ఉన్నతమైన ఆత్మీయస్థాయికి చేరినపుడు అది దేవుని కుటుంబపు స్థాయిలో పనిచేయునని పునఃశ్చరణ విధానము (by way of review) ద్వారా జ్ఞాపకము చేసుకొందము. అలాగే, దేవునికి అనభ్యంతరకరమైన (non-offensive) మానవ గుణము విశ్వాసమని కూడ జ్ఞాపకము చేసుకొనగోరెదము. అబ్రాహాము యొక్క విశ్వాసము నాధారము చేసికొని దేవుడతనితో నిబంధనలు చేసెను. అయినను, విశ్వాసముగల వారందరికొరకును అవి అనుగ్రహింపబడెను. యూదుల కును అలాగే అన్యులకును సువార్త ప్రకటన **చేయు సాధనముగా** ఉండునట్లు దేవుడు ఇశ్రాయేలు దేశములో తన రాజ్యమును కొనసాగించెను. "నీ సంతానమందు భూలోక వంశములన్నియు ఆశీర్వదింపబడును"ని దేవుడు చెప్పినప్పుడు మెస్సీయ ముందుగా సంతానముగా ప్రక్షేపించబడెను (ఆది. 22:18).

అబ్రాహాము కాలములో మెల్కీసెదెకు యాజకత్వము పనిచేయుచుండెను. తత్ఫలితముగా, క్రీస్తు అదే క్రమములో యాజకుడుగా ప్రదర్శింపబడెను (కీర్తన 110:1-4). ఇశ్రాయేలీయుల ద్వారా దేవుడు సాధించిన రాజ్యమును తాను అబ్రాహాము ద్వారా ఆశించిన కుటుంబము వంటి జనాంగము కాదని జ్ఞాపకము చేసికొందము. దేవుని యొక్క పునఃసంపాద్య కార్యక్రమము (God's recovery plan)లో ఒక భాగముగా ధర్మశాస్త్ర విధానకర్త (law-giver)గా మోషే చేర్చబడెను. తత్ఫలితముగా మోషేకు బదులుగా (replacement) ధర్మశాస్త్రము నిచ్చువాడు (law giver)గా క్రీస్తు ప్రక్షేపించబడెను (ద్వితీ. 18:18,19).

అలాగే, ధర్మశాస్త్రము ద్వారా దేవుడు తన ప్రజలతో పనిచేయుచుండగా భయం కరమైన ఒక పాపమును వారు చేసిన సంగతిని జ్ఞాపకము చేసుకొందము. దేవునికి బదులు (replace)గా ఆయన స్థానములో ఒక దైవికేతరుడైన (nondivine) రాజు కొరకు వారు అడిగియుండిరి. మొదటిగా సౌలును ఆ మీదట సౌలు స్థానములో దావీదును దేవుడు వారికి అనుగ్రహించెను. దావీదు దేవునికి ఇష్టుడాయెను. అయిననేమి? అతడును దైవికేతరుడైన రాజే కదా! కాబట్టి, అతడును తీవ్రమైన కొన్ని పొరపాట్లు చేసియుండెను. భూమి మీద దేవుని రాజ్య పౌరులను అవి కష్టముల పాలు చేసినవి. దావీదు తండ్రియైన యెష్షయి మొద్దు నుండి పుట్టు రాజుగా క్రీస్తును చూపించు ప్రవచనములను పెక్కింటిని మరలా కనుగొందుము. అలాగే అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో దేవుడు చేసిన నిబంధనలు దావీదు కీయబడిన వాగ్దాన ములతో కలిసిపోయినవి (channeled). "నీ గర్భ ఫలమును నీ రాజ్యము మీద నేను నియమింతును.." "యెహోవా సత్యప్రమాణమును దావీదుతో చేసెన."ని కీర్తనల గ్రంథములో చదువుదుము (కీర్తనలు 132:11,12). తత్ఫలితముగా పాతనిబంధనలోని ముఖ్యవ్యక్తులందరితోను ప్రవక్తలు యేసును సంబంధింప జేసిరని మనము చూచెదము.

కాబట్టి, రోమా సామ్రాజ్య కాలములో మనము నివసించి యుండినయెడల అబ్రాహాము సంతానము కొరకును మెల్కీసెదెకు క్రమములోని యాజకుని కొరకును మోషే స్థానమును భర్తీ చేయు ప్రవక్త కొరకును, యూదులు - అన్యుల అను వీరిద్దరినీ అంగీకరించు దావీదు కుటుంబము లోని ఒక రాజు కొరకు మనము ఎదురు చూచు చుండెడి వారము. నీతి రాజదండముగా కలిగి యుండు సర్వశక్తిమంతుడైన ఒక రాజు కొరకు మనము కనిపెట్టుచుందుము. కేవలము దేవుని క్రీస్తు మాత్రమే మన నిరీక్షణలన్నింటిని (expectations) నెరవేర్చుగలవాడు.

మానవ ప్రమేయమైన తన రాజ్యము కొరకైన తన పథకములను క్రీస్తు ముందుకు కొనసాగించునట్లు దేవుడు జాగ్రత్తగా ప్రణాళికను రూపొందించెనని క్రీస్తును గూర్చిన ప్రవచనముల ద్వారా మనము చూడగలము. యెరూషలేములోనికి క్రీస్తు పలుమార్లు ప్రవేశించెను. ఒక సారి, క్రీస్తు కొరకై ఘనమైన రాజలాంఛనములతో స్వాగతము (kingly reception)ను దేవుడు ముందుగానే సంకల్పించెను. క్రీస్తు గాడిదను, గాడిద పిల్లను అధిరోహించుట మరియు ప్రజలు తమ అమాయకత్వముతోనే ఆయనను రాజుగా గౌరవించి వందనము చేయుటయు దేవుడు ముందుగానే సంకల్పించెను. (జెకర్యా 9:9). "బాలుర యొక్కయు, చంటిపిల్లలయొక్కయు స్తుతుల మూలమును నీవు ఒక దుర్గమును స్థాపించియున్నావు" అని కీర్తనల గ్రంథకర్త ముందుగానే చెప్పియుండెను (కీర్తనల 8:2).

"దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచును. నీ రాజ దండము న్యాయార్థ మైన దండము. నీవు నీతిని ప్రేమించి భక్తిహీనతను ద్వేషించుచున్నావు..." అని కూడ కీర్తనలలో మనము చదువుదుము (కీర్తనల 45:6,7). మానవులైన రాజులు దేవుని రాజ్యమును ఏలునప్పుడు నీతియను రాజదండము లేకుండినది. కాని మెస్సీయ పరిపాలించునప్పుడు నీతియను రాజదండము ఆయనతో ఉండును. భౌతికమైన ఇశ్రాయేలును గాని లేక ఏ యితరమైన భూలోకరాజ్యమును

గాని క్రీస్తు ఏలడు. "నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా చేయువరకు నా కుడి పార్శ్వమున కూర్చుండుము" అని దేవుడు ఆయనతో చెప్పినట్లుగా ఆయన చేయును (కీర్తనల 110:1).

నమ్మబడలేని ఒక కార్యమును దేవుడు క్రీస్తు ద్వారా జరిగింప సమర్థుడౌను (హబక్కూకు 1:5). "యెహోవాపేరిట వచ్చువాడు ఆశీర్వదింపబడును"ని ప్రవచింప బడెను (కీర్తనల 118:26). యెషయా చెప్పిన ప్రకారము పరిశుద్ధాత్మ క్రీస్తు శరీరధారియై నప్పుడు ఆయనతో పనిచేసి ఆ మీదట ఆయన కొరకు పనిచేయును.

> *ఇదిగో నేను ఆదుకొను నా సేవకుడు నేను ఏర్పరచుకొనిన వాడు నా ప్రాణమునకు ప్రియుడు అతనియందు నా ఆత్మను ఉంచియున్నాను అతడు అన్యజనులకు న్యాయము కనుపరచును.*
> *యెషయా 42:1*

క్రీస్తు రాజుగా గల దేవుని రాజ్యము అన్యులు మార్పునొందుటకు సువార్త ప్రకటన కార్య క్రమము రూపొందించు (plan)ను అని యెషయా ప్రవచించెను (యెషయా 9:2). యెష్షయి మొద్దుగా మెస్సీయ యూదులతోపాటు తమ్మును కూడ సంబంధింప జేసుకొనుటకు అన్యులు కూడ సమానమైన అవకాశము కలిగియుందురు (గలతీ. 3:28; యెషయా 59:20, 21). మెస్సీయ రాజుగా ఏలినపుడు అన్యజనులు దేవుని కుటుంబములో దేవుని కుమారులుగా యుందురని ప్రవచింపబడెను (హోషేయ 1:10, 2:23; ఆమోసు 9:11,12; యెషయా 9:7; దానియేలు 7:14,27; యెషయా 49:6, 54:13). అన్యులు అనగా జనములు లేక జనాంగములు అని అర్థము. గాన యీ క్రింది లేఖనము ప్రకారము "యెష్షయిమొద్దు" నుండి పుట్టు చిగురు అనగా యేసుక్రీస్తు అన్యజనులకు కూడ ధ్వజముగా నిలుచును.

> *ఆ దినమున ప్రజలకు ధ్వజముగా నిలుచుచుండు యెష్షయి వేరు చిగురునొద్ద జనములు విచారణ చేయును ఆయన విశ్రమ స్థలము ప్రభావము గలదగును.* *యెషయా 11:10*

క్రీస్తు ద్వారా నెరవేర్చబడునట్లు **నిబంధనలన్నియు** ప్రవచింపబడెను. మరియు క్రొత్త వాగ్దానములు కూడ ఇశ్రాయేలీయులతో చేయబడెను (యెషయా 55:3; యిర్మియా 31:31). ఏ గ్రామములో ఏ గోత్రము ద్వారా మెస్సీయ లోకము లోనికి ప్రవేశించునో కూడ మనకు చెప్పబడెను. మీకా ఇట్లు ప్రవచించెను.

> *బేత్లెహేము ఎఫ్రాతా, యూదావారి కుటుంబములలో నీవు స్వల్పగ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను.* *మీకా 5:2*

యెషయా ప్రవచించిన ప్రకారము క్రీస్తు వచ్చియుండెననుటకు లోకమంతటికి సూచన కన్యక గర్భవతియై కుమారుని కనుట.

> *కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.* *యెషయా 7:14*

తన రాజ్యము కుటుంబముగా పనిచేయునట్లు దేవుడు, కాలములో చిట్టచివరిగా గొప్ప ప్రయత్నము చేయుటకు సిద్ధముగా ఉండెనని మనము చూడగలము. క్రీస్తు రాకకు పూర్వము కొదువుగానున్నదేదైనను మెస్సీయ వచ్చినప్పుడు ఆయనచే చక్కపరచ బడెను. మన పాఠములో యింతవరకు ఇదంతయు చాలా రమ్యమైన ప్రక్షేపణయై యున్నది. అయినను ప్రవక్తలు చెప్పియున్నట్లుగా ఒకానొక సంగతి భూలోకమునకు వచ్చిన క్రీస్తు రాకలో హీనదృశ్యము (ugly shadow) ను చూపించుచున్నది. యెషయా 53వ అధ్యాయములో ప్రవక్త సంపూర్ణ వివరణను ఇచ్చెను.

> *ఏలయనగా మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను అతిక్రమము చేయువారిలో ఎంచబడిన వాడాయెను. అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసినవారిని గూర్చి విజ్ఞాపనము చేసెను.* *యెషయా 53:12*

**రాబోవువానిని** గూర్చి సంపూర్ణ సమాచారమును యూదులు పొందక పోయిన యెడల అందులకు హేతువు వారు లేఖనములను పరిశీలన చేయకపోవుటయే. తరువాత మన పాఠములో రోమా సామ్రాజ్యకాలములో నివసించిన వారి కొరకు ప్రవచనములను ఒక్కొక్కటిగా వరుస క్రమములో (count down list) వ్రాయుదము. మెస్సీయను గుర్తించుటకు వారి సామర్థ్యమునకు సంబంధించి అది ఎట్టి పొరపాటును చేయనీయదు.

## చర్చ కోసం ప్రశ్నలు

1. యేసు మరియు క్రీస్తు అను పదముల భావమేమి?
2. క్రీస్తును గూర్చి ప్రజలు కలిగియుండిన కొన్ని విభిన్న దృక్పథములేవి?
3. బాప్తిస్మమిచ్చు యోహాను ఎవరిని సూచించెను?
4. మోషే చెప్పిన ప్రవక్త ఎవరిని సూచించెను?
5. రోమా సామ్రాజ్యకాలములో నివసించిన వారు క్రీస్తును ఎట్లు గుర్తించగలరు?
6. ప్రవచనములు క్రీస్తును దేవుని ఉద్దేశ్యమునకు, దేవుని సంకల్పమునకును ఎట్లు సంబంధింప జేసెను?
7. దేవుని రాజ్యములో ఈనాడు రాజుయొక్క రాజదండమేది?

8. ఈ క్రింది లేఖనములను అనుసరించి దేవుని రాజ్యమును గూర్చి ఒక పేరా వ్రాయుము? (హోషేయ 1:10, 2:23; ఆమోసు 9:11,12; యెషయా 9:7; దానియేలు 7:14,27; యెషయా 49:6, 54:13).
9. క్రీస్తు వచ్చియుండెననుటకు లోకమునంతటికి ఒక సూచన యేది?
10. కుటుంబముగా పనిచేయు రాజ్యమును భూమిమీద కలిగియుండుటకు దేవుడు చేసిన చివరి గొప్ప ప్రయత్నమేమి?